జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 29-11-2025 పేజీలు : 19





## పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలి

- ప్లాస్టిక్ ను వినియోగించవద్దు
- సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

6 లో..

# పల్లెపోరు
# కసరత్తు జోరు



కొడిమ్యాల,నవంబర్ 28,(ప్రజాజ్యోతి):
కొడిమ్యాల మండలంలో పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంటుంది.ఆశావహులు పంచాయతీ బరిలో దిగేందుకు సన్నద్ధం అవుతున్నారు.ఎన్నికల్లో గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.రిజర్వేషన్ అనుకూలించిన చోట మాజీ సర్పంచులతో,రాజకీయ పార్టీల్లో ఉన్న వ్యక్తులు పంచాయతీ ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధం అవుతున్నారు.అదే సమయంలో యువకులు పంచాయతీ ఎన్నికల పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

9 లో..

## కొడిమ్యాల మండలంలో వేడెక్కిన 'పల్లె' రాజకీయం

- పోటాపోటీగా ఆర్థిక సహాయాలు - రాజకీయాల వైపు.. యువత చూపు
- సామాజిక మాధ్యమాలు-యువతకు ఆయుధం - 24 గ్రామ పంచాయతీలు,216 వార్డులు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

- ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- 19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశా
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం
- కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల,నవంబర్ 28 ప్రజాజ్యోతి:
కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావులు విచ్చేశారు.

మిగతా 7లో...

# కోదండ రామాలయంలో శ్రీరామ కోటి పుస్తకాల ఆవిష్కరణ

**చొప్పదండి, నవంబర్ 28(ప్రజా జ్యోతి):** కరీంనగర్, తీగలగుట్టపల్లి కోదండ రామాలయంలో నీలకంఠ భజన మండలి ఆధ్వర్యంలో శ్రీరామ కోటి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యుడు ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 331 రామకోటి నామ లిఖిత పుస్తకాలను భక్తులచే రాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ భజన మండలి గౌరవాధ్యక్షుడు ఆంజనేయులు, వ్యవస్థాపక అధ్యక్షుడు



శ్రీధర్ గౌడ్, గురుస్వామి నరసింగరావు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# టిజేయు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మండల అధ్యక్షులుగా బరిగెల రమేష్ ఎన్నిక

**గంభీరావుపేట్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టిజేయు )వ్యవస్థాపకులు కప్పర ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి. ఆదేశాల మేరకు టీజేయు సలహాదారు యేడబోయిన శంకర్ అధ్యక్షతన గంభీరావుపేట మండల టిడీజే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా బరిగెల రమేష్, ఉపాధ్యక్షులుగా తోక దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా బట్టు ప్రవీణ్, కోశాధికారిగా గెరిగంటి రామస్వామి, కార్యదర్శులుగా బాబు లను నియమించారు. ఈ కార్యక్రమంలో కూర సురేష్ మీడియా మిత్రులు తదితరులు



పాల్గొన్నారు.

# కేంద్ర నిధులకోసమే పంచాయతీ ఎన్నికలు

**-బీజేపీ అభ్యర్థులను గెలిపించండి-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ**



**తిమ్మాపూర్ నవంబర్ 28( ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా నగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసంజరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం గమనించాలని అన్నారు.ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని, గ్రామాల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్, తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు, వీధి లైట్లు సహా ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతున్నాయని పేర్కొన్నారు.ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగిస్తున్నారనితెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు,పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20 వేల బ్రాండెడ్ సైకిళ్లను అందించారని తెలిపారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు,పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరికరాలు అందించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు. ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేల కు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం లో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు మనం చూస్తున్నామని అన్నారు.అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి చాడ అనితా రెడ్డి, జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, బుర్ర శ్రీనివాస్, రామిడి మహేందర్ రెడ్డి, బండి స్వామి,ఉప్పునూటి సాగర్, జంగ సునీల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**మానకొండూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** మానకొండూర్ మండలంలోని పచ్చునూర్ గ్రామంలో శుక్రవారం ఆరేపల్లి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దాసరి వేణుగోపాల్, దాసారం స్వామి, పిన్నింటి రాజిరెడ్డి, నరసింహారెడ్డి, కసిరెడ్డి జగన్ రెడ్డి, బోయిని కొమురయ్య, పిట్టల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ ఫౌండేషన్ సహకార సంఘం" చైర్మన్" కు సన్మానం



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగిల్ విండో సహకార సంఘం ఉత్తమ అవార్డు ఎన్నికైనందుకు ఆ శాఖ అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డిని అపూర్వ ఫౌండేషన్ ఎల్లారెడ్డిపేట ఘనంగా సన్మానించింది. రైతులకు వినియోగదారులకు సేవలు అందించిన బ్యాంక్ అధికారులకు పాలకవర్గానికి అభినందనలు తెలుపుతూ చైర్మన్ గుండారం కృష్ణారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చకిలం మధు ,శనిగరపు బాలరాజు ,కొర్రె రమేష్ ,ఎలగందుల నరసింహులు, శ్రీనివాస్, రాము ,తోట వేణు, శ్రీనివాస్ ,కోనేటి సాయిలు, డీజే ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి లక్ష పరిహారం అందజేత

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన నాగుల తిరుపతి గౌడ్ ప్యాసింజర్ ఆటోను గొల్లపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తున్న క్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో ఆటో నడిపిస్తున్న నాగుల తిరుపతి గౌడ్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు రోడ్ పక్కకు పడిపోగా తీవ్ర గాయాల చనిపోగా అతనికి ఇన్సూరెన్స్ డబ్బులు క్లైమ్ రావడంతో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు.



# బిఆర్ఎస్ "దీక్ష దివాస్ "ను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ఎల్లారెడ్డిపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శనివారం రోజున దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని "కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో "అనే నినాదంతో తెలంగాణ తీసుకు వచ్చిన నవంబర్ 29న నిరాహారదీక్ష చేపట్టి తెలంగాణ పట్టణ రావడానికి కారణమైందని గుర్తు చేస్తూ ఆ రోజున దీక్షా దివాసును నిర్వహిస్తున్నామని విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి, పి ఎస్ ఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు అందె సుభాష్ గుండ్లపల్లి నరసింహారెడ్డి కొండా రమేష్ ఎద్ల సందీప్ ఎలవందల నరసింహులు చాంద్ పాషా ప్రభు రాము సురేష్ సుధాకర్ రావు ,శ్రీనివాస్, బాధా రమేష్ బాల్రెడ్డి ఉన్నారు.



## గర్భిణీలకు పోషకాహారం పై అవగాహన సదస్సు

తిమ్మాపూర్ నవంబర్ 28( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సభ లో భాగంగా మహిళలకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి తీస్తే 1098 నెంబర్ కి కాల్ చేయాలని తెలియజేశారు. అలాగే గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ డి.హెచ్.ఈ.డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ఉపయోగించుకోవాలని తెలిపారు అదే విధంగా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. పిల్లలకిఅన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు , గర్భిణీలు, బాలింతలు,పాల్గొన్నారు.



## మహాత్మానగర్ లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

### వార్డులవారీగాసమస్యలపైఆరా

### వీధి కుక్కల సమస్య నివారణకు ఆదేశం

తిమ్మాపూర్నవంబర్28(ప్రజాజ్యోతి) :
మార్నింగ్ వాక్ లో భాగంగా శుక్రవారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లోని పలు వార్డుల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డు ప్రజలతోమాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వీధి కుక్కల సమస్యతో ఇబ్బందిపడుతున్నట్టుగా చెప్పడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడారు. వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సదరు అధికారులను ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ కార్యాలయం సిబ్బందిని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. అలాగే వారిలో కొంత మంది ఆపరేటర్లు తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్టుగా చెబుతూనే అందుకు వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గెలుపు లక్ష్యంగా పని చేయాలి

### - పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం

తిమ్మాపూర్నవంబర్28(ప్రజాజ్యోతి):
పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు.పట్టింపులకు పోకుండా పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు,కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్, గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, పోలు రాము,రమేశ్, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, రవీందర్ రావు, శ్రీధర్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి గౌడ్, ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం

గంభీరావుపేట నవంబర్ 28. (ప్రజా జ్యోతి):
జ్యోతిబాపూలే 132వ వర్ధంతి సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం శుక్రవారం ఘనంగా నివాడు అర్పించారు సంఘం అధ్యక్షులు శాత్ర బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 132వ వర్ధంతి వేడుకలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు జ్యోతిరావు పూలే నిర్వహించిన ఆలోచన విధానం అంటరానితనం అక్షరాస్యత సామాన్య పౌరుడికి సమానత్వం కల్పించేందుకు రిజర్వేషన్లు ఉండాలని ఆలోచన విధానాన్ని అందరు కూడా తూచా తప్పకుండా పాటించాలని ఆచరించాలని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు శివంది దేవేందర్ మండల గౌరవ అధ్యక్షులు వీరబోయిన రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు బిజెపి మండల అధ్యక్షుడు కోడి రమేష్ కోశాధికారి తోక దేవదాస్ మండల మత్స్యశాఖ అధ్యక్షులు నాగారం దేవేందర్ చాత్ర బోయిన బాలయ్య దండ బోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## దీక్ష దివస్ గోడప్రతులను "ఆవిష్కరించిన గంగుల

కరీంనగర్ టౌన్, నవంబర్ 28( ప్రజాజ్యోతి):
నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన దీక్ష దివస్ కు సంబంధించిన గోడప్రతులను మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం అనిల్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచన ప్రకారం డిసెంబర్ 29న నిర్వహించబోయే దీక్ష దివస్ కార్యక్రమం నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయం ఎదురుగా రేపు నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి లోకం తరలిరావాలని కోరారు. ఆనాడు కెసిఆర్ చేసిన త్యాగం నేడు విద్యార్థులు అనుభవిస్తున్న ఫలాలను నేటి విద్యార్థి లోకానికి యువతకు తెలియ చెప్పాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి లోకంతో పాటు యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు ,బీ ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ , బి ఆర్ ఎస్ వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ ,చెన్నమళ్ళ చైతన్య , బొంకూరి మోహన్, బండ వేణు యాదవ్ , నేతి రవి వర్మ , పటేల్ సుధీర్ రెడ్డి , పబ్బతి శ్రీనివాస్ రెడ్డి ,మిడిదొడ్డి నవీన్ , అన్వేష్ , శ్యామ్ సుందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.బైట్ – పొన్నం అనిల్ కుమార్



# రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వం వెంటనే బియ్యం సేకరణ ప్రారంభించాలి

## - రైస్ మిల్లు కార్మికులకు ఉపాధి కల్పించాలి- గీట్ల ముకుంద రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి




**కరీంనగర్ కలెక్టరేట్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి):** జిల్లాలో రాష్ట్రంలో రైస్ మిల్లు కార్మికులు మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యను సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులైన వరి ధాన్యం కేటాయింపులు, సేకరణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళిక లేకపోవడంతో అనేక మిల్లులు మూతపడుతున్నాయి. కొన్ని మూతపడే దశలో ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న రాజకీయ పార్టీల పరస్పర భిన్నమైన రాజకీయ వైఖర్లు, కక్ష సాధింపు చర్యలతో మిల్లుల యజమానులు అడకత్తెరలో పోకచక్కలవుతున్నారని అన్నారు. రైస్ ఇండస్ట్రీస్ టెండర్ వడ్ల సమస్య నేటికీ పరిష్కారం కాలేదు. టెండర్ దారు ఆరు నెలల్లోనే మిల్లుల నుండి వడ్లు తీసుకెళ్లవలసి ఉండగా, రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వానికి డబ్బులు చెల్లించడం లేదు. వడ్లు తీసుకెళ్లడం లేదు. మిల్లర్లు తీసుకుందామంటే అధిక ధరలు డిమాండ్ చేస్తున్నారు. డిఫాల్ట్ అయినా టెండర్ దారు పైన చర్యలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై సంస్థ ద్వారా ఐకేపీలు, ప్రాథమిక సహకార సంఘాలతో వడ్లను కొనుగోలు చేసి, రైస్ మిల్లర్లకు అందజేస్తుంది. క్వింటాల్ వడ్లకు బాయిల్డ్ రైస్ 68 కిలోలు, రా రైస్ 67 కిలోలు సంస్థకు ఇవ్వాలి. వాతావరణం లో మార్పులు అధిక ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ మందుల వినియోగంతో సగటున 62 నుండి 65 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయని రైస్ మిల్లర్లు వాపోతున్నారు. గత ప్రభుత్వ హాయంలో పరిశీలనకు కమిటీ వేసి, కొన్ని మిల్లులను ఎంచుకొని రాండం టెస్టింగ్ చేశారు. కానీ ఆ నివేదిక ఇప్పటికీ బయట పెట్టలేదు. రైస్ మిల్లులకు ఇవ్వవలసిన కస్టమ్ మిల్లింగ్ చార్జీలు కనీసం రూ. 100 ఇవ్వవలసి ఉండగా రూ. 30 మాత్రమే ఇస్తామని ప్రభుత్వం జీవో ఇచ్చింది. కానీ కస్టమ్ మిల్లింగ్ చార్జీలు గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు పడింది. ఒక్కొక్క మిల్లుకు రూ.70 లక్షల నుండి రెండు కోట్ల వరకు డబ్బులు రావాల్సి ఉంది. డ్రై ఏజీ, కస్టోడియం క్రింద క్వింటాలకు ఒక కిలో వడ్ల ధర కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఇవి కూడా రాష్ట్ర గవర్నమెంటు మిల్లర్లకు ఇవ్వడం లేదు. వ్యవసాయ అనుబంధ సీజనల్ పరిశ్రమల అయినప్పటికీ మిల్లు నడిచినా నడవకున్నా వర్తించే ఫిక్స్డ్ చార్జీ, కరెంట్ బిల్లులు పెనుబారంగా తయారయ్యాయి. 93 కె.వి.ఎ, 125 హెచ్.పి కెపాసిటీ దాటిన మిల్లులకు ప్రతి కె.వి.ఎ కు రూ.475/- ఫిక్స్డ్ చార్జీలు వసూలు చేస్తున్నారు. విద్యుత్ వినియోగ చార్జీలు యూనిట్‌కు ?7.65 పైసలు చార్జ్ చేస్తున్నారు. పరిశ్రమ మనుగడ సాధించాలంటే మినిమం ఫిక్స్డ్ చార్జీలు కె.వి.ఎ కు రూ.100 మాత్రమే విధించాలి. విద్యుత్ వినియోగ కేటగిరిని వ్యవసాయ అనుబంధం కింద చేర్చవలసి ఉన్నది. రాష్ట్రంలో ఎఫ్సీఐ గోదాముల్లో ఖాళీ లేదు సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి కాను 22 లక్షల మెట్రిక్ టన్నులు నిండిపోయి ఉన్నాయి. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు 36 లక్షల మెట్రిక్ టన్నుల ( ఎల్ ఎం టి ) బియ్యాన్ని (53.73 ఎల్ఎల్ ఎం టి ఎం టి వరి) మాత్రమే సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఐ లక్ష్యంగా పెట్టుకుంది. 53.6 లక్షల మెట్రిక్ టన్నులకు (80 ఎల్ ఎం టి వరి) పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం నుండి స్పందన లేదు. రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఓట్లు, మత రాజకీయాలు తప్ప రైతులు, కార్మికుల గురించి, పరిశ్రమల గురించి పట్టింపే లేదు.వాన కాలపు పంట దిగుబడి వచ్చిన ఈ నేపథ్యంలో కూడా గత నెల రోజులుగా ఆర్డర్లు లేక రైస్ మిల్లులు నడవడం లేదు. పనులు లేక వలస హమాలీ కార్మికులు తిరుగు ప్రయాణమవుతున్నారు. ఆపరేటర్లకు లేబర్ కు పనులు దొరకడం లేదు. వెంటనే మిల్లులు నడపాలని బియ్యం సేకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్, కోశాధికారి జి రాజేశం రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, నాయకులు దండు నరసయ్య, వెంకటేశం, ఎస్ రమేష్, చంద్రమౌళి, ఇజ్జగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన సైన్స్ కళాశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**కరీంనగర్ టౌన్,నవంబర్ 28( ప్రజాజ్యోతి):** శాతవాహన సైన్స్ కళాశాలలో .జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలోసైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రమాకాంత్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. ఎస్. రమాకాంత్ మాట్లాడుతూ జ్యోతిభా పూలే సామాజిక సంస్కరణలు, సమానత్వం స్థాపనకు చేసిన నిరంతర కృషి, విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు వారి జీవితాలను ఆశయంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.సరైన ప్రణాళికలతో తమ భవిష్యత్తును మార్చుకోవాలని సమాజంలోని సామాజిక కార్యకలాపాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. డి. విజయ్‌కుమార్, డా. ఏ. జేయంతి, డా. జోసఫ్, డా. కె. ప్రసాద్, డా. ఎస్. కిరణ్, డా. కె. రాజు, డా. రమేష్ తో పాటు బోధన, బోధకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**వేములవాడ,నవంబర్:28 ప్రజాజ్యోతి:** రాజన్న సిరిసిల్ల, వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ కాలనీలో బీటెక్ పట్టభద్రురాలు చల్లా వైష్ణవి మద్దతుతో సర్పంచ్ నామినేషన్‌ను భారీ ప్రజా తరంగాల మధ్య దాఖలు చేశారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల బాధితుల సమస్యలను ఎన్నేళ్లుగా ఎవరూ పట్టించుకోని నేపథ్యంలో, ఆధ్వర్యంలో వైష్ణవి రంగప్రవేశం గ్రామంలో కొత్త ఆశను నింపింది. "ముంపు సమస్యలపై వెనక్కు తగ్గను ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదు" అని ఆమె ధైర్యంగా చెప్పారు. ముంపు గ్రామాలకు జరిగిన అన్యాయాలపై సమగ్ర ప్రణాళికతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తీన్మార్ మల్లన్న ఆశీస్సులు, మద్దతుతో ప్రజల గళాన్ని అసెంబ్లీ నుండి కలెక్టరేట్ వరకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. నామినేషన్ సందర్భంగా మహిళలు, యువత, ముంపు బాధితులు భారీగా హాజరై వైష్ణవికి బలమైన మద్దతు తెలిపారు. గ్రామంలో వైష్ణవి గెలుపు రాజకీయ పోరు కాదు సంవత్సరాల అన్యాయానికి ముగింపు అని ప్రజలు భావిస్తున్నారు. ఈసారి ఆమె భారీ మెజారిటీతో గెలిచి చీర్లవంచ అభివృద్ధికి నాయకత్వం వహిస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా పెరుగుతోంది.

# ఎన్నికల్లో భాగంగా చెక్ పోస్టులపై నిరంతరం నిఘా

## - డబ్బు మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు

## - స్థానిక ఎస్ఐ సిహెచ్ గణేష్



**ముస్తాబాద్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతి ఎన్నికల భాగంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో చెక్పోస్ట్ పరిధిలోని వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు, ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆల్ఫోర్స్ టైని టాట్స్ లో వండర్ వరల్డ్ ఫెస్ట్"



**కరీంనగర్ టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** స్థానిక వావిలాల పల్లి లోని ఆల్ఫో ర్స్ టైనీ టాట్స్ ప్రీ ప్రైమరీ బ్లాకులో వండర్ వరల్డ్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.ఈ ఫెస్టిను మూడు విభాగాలుగా వర్ణించారు. మొదటిది విఎన్ఆర్ ఎయిర్ లైన్స్ రెండవది ఆల్ ఫోర్స్ ఫైర్ లెస్ రెస్టారెంట్ మూడోది కమ్యూనిటీ హెల్పర్స్ ఈ విషయాలపై డాక్టర్ వి నరేందర్ రెడ్డి చక్కటి వివరణ ఇచ్చారు.విద్యార్థులకు ఏర్పోర్ట్ అంటే,ఎయిర్ లైన్స్ అంటే ఏమిటో చక్కగా వివరించారు.విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వలన వచ్చే వ్యాధుల గురించి తెలిపారు. విద్యార్థులు చాలా చక్కగా తమ విభాగాలలో నైపుణ ప్రదర్శించారు. వారిలో ఉన్న సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్, టీచర్లు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, నవంబర్ 28:ప్రజాజ్యోతి:** వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేశం అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 1,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నామినేషన్ దాఖలు

**వేములవాడనవంబర్ 28: ప్రజాజ్యోతి:**ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ బండ మల్లేశం గోపు బాలరాజు బిజెపిసీనియర్ వంతడుపులసుధాకర్ కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.



## జిల్లెల్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్నసిరిసిల్లప్రతినిధి నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):** గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్వారికిసమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారుద.ఎస్పీ గారి వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు రాగంపేట విద్యార్థిని ఎంపిక



**చొప్పదండి, నవంబర్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8వ తరగతి విద్యార్థి ముత్యాల అక్షయ తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు జరుగుతాయని, 17 సంవత్సరముల లోపు బాలికల విభాగములో ఈ విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అక్షయను పాఠశాలప్రధానోపాధ్యాయులు బి.దినకర్, మండల విద్యాధికారి పి. మోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి.అజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# ఆస్తి పన్నుల వసూళ్ళ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 28( ప్రజాజ్యోతి):** ఆస్తి పన్నుల వసూళ్ళ పై ప్రత్యేక దృష్టి సారించివంద శాతం పన్నులు వసూళ్లు చేసేలా రెవెన్యూ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం రోజు రెవెన్యూ విభాగం ఆర్వేల్, ఆర్ ఐలు, వార్డు ఆఫీసర్లు, ఇంజనీరింగ్ విభాగం డీఈలు, ఏఈలు, అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఆస్తిపన్నుల వసూళ్ళు, ఫంక్షన్ హాల్స్, పెంట్రోల్ బంక్స్, కొత్తగా విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్లు, 2019 విలీన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్స్ టాక్స్ సవరణ, 2021 నుండి ఆర్ ఓ, ఆర్ఐ లాగిన్ పెండింగ్ సెల్ఫ్ అసెస్మెంట్స్ రీ వెరిఫికేషన్, ఎలాంటి నిర్మాణం లేకుండ ఇంటి నెంబర్ల పై తనిఖీ, ప్రభుత్వ స్థలంలో అక్రమనిర్మాణాల పై తనిఖీ, కమర్షియల్ ప్రాపర్టి టాక్స్ లో పెద్ద బకాయి దారుల ఆస్తి పన్నుల వసూళ్ళు, కమర్షియల్ మీటర్ కెటగిరి 2 పొందిన వారి ప్రాపర్టీ టాక్స్ ను కమర్షియల్ టాక్స్ గా మార్చుట, టాక్స్ మినహాయింపు దారుల రీ వెరిఫికేషన్, యూసేజ్ చేంజ్ ఉన్న ప్రాపర్టీ అండర్ అసెస్ చేయుట తదితర అంశాలపై సూదీర్ఘంగా చర్చించారు. వార్డు ఆఫీసర్ వారిగా ఆస్తి పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులు పన్నులు చెల్లించేలా చర్యలు తీస్కోని... వారం రోజుల్లో చెల్లించని బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. పన్నులు చెల్లించని బకాయి దారుల నల్లా కనెక్షన్ తొలగించాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ఎలాంటి పన్నులు బకాయి లేకుండ చర్యలు తీస్కోవాలన్నారు. విలీన గ్రామాల డివిజన్ల తో పాటు నగర వ్యాప్తంగా ఉన్న ఫంక్షన్ హాల్ , పెపెంట్రోల్ బంకులకు సంబంధించిన వివరాల జాబిత ప్రకారం అండర్ అస్మెంట్ పూర్తి చేసి ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. కొత్తగా నగరపాలక సంస్థ లో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల లో అండర్ అసెస్మెంట్లు, 2019 లో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్లు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి...ఆస్తి పన్నుల ఎక్కువ తక్కువలను సవరించాలన్నారు. 2021 నుండి ఆర్ఐ ఆర్ఐ లాగిన్ లలో ఉన్న సెల్ఫ్ పెండింగ్ట్క అసెస్మెంట్లు రీ వెరిఫికేషన్ చేసి క్లీయర్ చేయాలన్నారు. ఎలాంటి నిర్మాణం లేకుండ హౌజ్ నెంబర్ ఉన్న వాటిని గుర్తించి... హౌజ్ నెంబర్ ఉంటే తొలగించాలని ఆదేశించారు. ప్రధానంగా కమర్షియల్ ప్రాపర్టీల పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటికి సంబంధించిన పెద్ద బాకాయి దారుల పన్నులను తప్పక వసూళ్ళు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్నులను కూడ వసూళ్ళు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులు పన్నులు చెల్లించకుంటే నోటీసిలు జారీ చేసి... పన్నులు చెల్లించ కుంటే నల్లా కనెక్షన్స్ తొలగించాలని ఆదేశించారు. ఎన్ పి డిసిఎల్ కమర్షియల్ విద్యుత్ మీటర్లు ఉన్న ప్రాపర్టీల ఆస్తి పన్నులను కమర్షియల్ టాక్స్ గా మార్చాలన్నారు. యూసేజ్ చేంజ్ ఉన్న అండర్ అసెస్మెంట్లు కూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి త్వరగా గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి... నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ ఓ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో చొప్పదండి విద్యార్థికి బ్రాంజ్ మెడల్

**చొప్పదండి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** నల్గొండ లో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో(అండర్ 17 ఇయర్స్) 35 కేజీ విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి ఏ సౌమ్య (పదవ తరగతి) చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలలో బ్రాంచ్ మెడల్ సాధించిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ తెలిపారు.ఈసందర్భంగాపాఠశాలఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ విద్యార్థిని ఏ.సౌమ్యను అభినందించారు. బాలికలు కరాటే కు సంబంధించిన తైక్వాండో పోటీలలో ఎక్కువగా పాల్గొనాలని, తద్వారా తమ ఆత్మ స్థైర్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థిని తైక్వాండో జిల్లా అసోసియేషన్ సెక్రెటరీసంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



# పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 28 (ప్రజా జ్యోతి ):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా న వీం కృ త జి ల్లా కా ర్యా ల య ాా ల సముదాయంలో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దిన్, ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలి

**-ప్లాస్టిక్ ను వినియోగించవద్దు**

**-సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వికసిత్, ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా పాఠశాలల విద్యార్థుల జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, ఎలా తయారు చేశారు? వాటి వినియోగం, వచ్చే ఫలితాలనుఅడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. ప్రయోగాలతోనే ఆ పాఠ్యాంశంపై మంచిఅవగాహనవస్తుందని, అది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాలకు




ఎదగాలని ఆకాంక్షించారు. సౌర విద్యుత్, పవన విద్యుత్, ధర్మో డైనమిక్స్, కిరణజన్య సంయోగ క్రియ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. సైన్స్ మ్యూజియం కోసం కావలసిన స్థలం కోసం ప్రతిపాదనలు పంపాలని, వివిధ సైన్స్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శని 2025

**జగిత్యాల టౌన్, నవంబర్ 28,(ప్రజాజ్యోతి):** జగిత్యాల ఓల్డ్ హైస్కూల్ లో అట్ట హాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్లు (రెవెన్యూ ) శ్రీనివాస్ లత ( స్థానిక సంస్థలు) రాజా గౌడ్ తో సహితంగా జిల్లా విద్యాధికారి కే.రాము ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. రాష్ట్ర ఎస్సీఈఆర్టీ(సీర్ట్) డైరెక్టర్ జి .రమేష్ విద్యార్థుల నూతన ఆవిష్కరణల తో ఉన్న తరగతి గదులను సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025 -26 కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు 13వ ఇన్స్పైర్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చాయి. బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగింది. వికసిత భారత్ ప్రధాన అంశముగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందని తెలిపినారు. అదనపు జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు రాజా గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం మనదేశంలో శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేయనట్లయితే డిఫెన్స్ లో మనం ఇతర దేశం మీద ఆధారపడ వలసి వచ్చేది అని అదే స్థాయిలో మీరు ఆలోచించి వినూత్న ప్రదర్శనలకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించిఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఇప్పుడున్న టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టి ప్రమాదం బారిన పడకుండా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు. అలాగే




మంచి మానవ సంబంధాలు కూడా పెంపొందించుకోవాలని హితబోధ చేసినారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ సమాజంలో మీకు గుర్తింపు ఉన్నప్పుడే మీ తల్లిదండ్రులకు గౌరవం దక్కుతుంది అని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇటువంటి వేదికల ద్వారా అవి ప్రదర్శించేలా చేయాలని అవేతగానో మానవాళికి ఉపయోగపడతాయని, అమెరికాలోమన భారతీయులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని, అలాంటి ప్రతిభ ఉన్న వారిని ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్తే మనం కూడా చరిత్రలో నిలిచిపోతామని ఉపాధ్యాయులకు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో యువత పోటీ చేసేందుకు ముందుకు రావాలి

**కథలాపూర్, నవంబర్ 28(ప్రజాజ్యోతి):** కలికోట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఆయన మద్దతు దారులతో వచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో యువత పోటీ చేసేందుకు ముందుకు రావాలన్నారు. కల్లెడ గంగాధర్, మార్కం రాజేశం, ముద్రకోలా అనిల్, లౌడ్యా రాజేష్, మిట్టపెల్లి శ్రీనివాస్, దూలం సంజీవ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**జగిత్యాల టౌన్, నవంబర్ 28,(ప్రజాజ్యోతి):** బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేశారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గంగం జలజ, శ్రీధర్, గుగ్గిళ్ల సత్యనారాయణ, గంగిపెల్లి వేణుమాధవ్, గాజుల శ్రీనివాస్, పెండెం గంగాధర్, ముకేష్ కన్నా, తుదిగేని ప్రశాంత్, దుర్గ ప్రసాద్, సుకన్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఆర్టీసీ డిపో స్థలంలో అక్రమ తవ్వకాలు

**- ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు**

**కోరుట్ల, నవంబర్ 28 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని ఆర్టీసీ డిపో పరిధిలో ఈరోజు ఉదయం జరిగిన అక్రమ ప్రవేశం, గుంత తవ్వకాల కేసు హల్‌చల్ చేసింది. వివరాలలోకి వెళ్తే ఉదయం 10:30 గంటల సమయంలో అంబేద్కర్ నగర్, కోరుట్లకు చెందిన పసుల చిన్న నరసయ్య, అతని భార్య పసుల వనిత, కొడుకు పసుల నాగరాజుతో పాటు మాగోని మహేందర్, ఆకుల ఆనంద్, పాముల వెంకటరమణ అనే ఆరుగురు వ్యక్తులు కలిసి ఆర్టీసీ డిపో ప్రభుత్వ స్థలంలోకి అనుమతి లేకుండా ప్రవేశించినట్లు సమాచారం. అట్టి స్థలంలో గుంత తవ్వి 'ఫ్రీ కాస్ట్' నిర్మాణ పనులు ప్రారంభించడంతో అనుమానంతో డిపో మేనేజర్ నల్లగొండ మనోహర్ అక్కడికి చేరుకొని ఆపాదమోపాదంగా విచారణ చేపట్టారు. అయితే ఆ వ్యక్తులు ఈ స్థలం మాది ఇక్కడ ఫ్రీ కాస్ట్ నిర్మిస్తున్నాం. మీకు ఏం అయితే చేసుకోవచ్చు చేసుకోండి అని డిపో మేనేజర్‌ను బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై డిపో మేనేజర్ నల్లగొండ మనోహర్ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా, పోలీసులు ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనతో ఆర్టీసీ డిపో వద్ద కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఈ భూవివాదం, అక్రమ ప్రవేశం, బెదిరింపుల అంశాలను సీరియస్‌గా తీసుకొని అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## ప్రజల భద్రత కోసమే తనిఖీలు

**- ఎస్సై సందీప్**




**కొడిమ్యాల,నవంబర్ 28,(ప్రజాజ్యోతి):** ప్రజల భద్రత,అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో,అంగడి బజార్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ,యువత మత్తు పదార్థాల వ్యసనం,అక్రమ రవాణా వంటి వాటిని అరికట్టడం కోసం బాంబ్ డిటెక్షన్ టీంతో పాటు నిషేధిత మత్తు పదార్థాల గుర్తింపులో డాగ్ స్క్వాడ్ సందు నైపుణ్యం కలిగిన డాగ్ తో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

# మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి

**- అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహావీరుడికి నివాళులు- పూలే ఆలోచనలు శాశ్వత స్ఫూర్తి**

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్**



**కోరుట్ల నవంబర్ 28 ప్రజాజ్యోతిః**
కోరుట్ల పట్టణంలో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అక్షరాస్యత, సమానత్వం, మహిళా సాధికారత, కోసం మహాత్మా జ్యోతిబా పూలే జీవితాంతం పోరాడిన మహావీరుడు అని తెలిపారు. పూలే పోరాటపటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.విద్య లేకుండా విముక్తి లేదు అన్న పూలే సందేశం సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలు, కులవివక్షలను నిర్మూలించే దిశగా ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. బాలికల కోసం స్థాపించిన దేశంలోని తొలి మహిళా పాఠశాల భారతీయ విద్యా చరిత్రలో విప్లవాత్మకమని గుర్తుచేశారు.ప్రతి ఒక్కరూ పూలే ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగుల, అనుబంధ సంఘ నాయకులు పొద్దాల శ్రీనివాసరావు, చెట్టుపెల్లి ఓం ప్రకాష్, చిట్యాల లచ్చయ్య, మంగ సాయి నిఖిల్, గట్ల సాయిప్రసాద్, వంక గంగాధర్, బండారి శీను, చెట్టుపెల్లి యశ్వంత్, ప్రత మహేష్, చిట్యాల వర్షిత్, బెక్కం వర్షిత్, తెడ్డు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల బరిలో నేరళ్ల జ్యోతక్క

**- శివంగలపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు**

**కోనరావుపేట: నవంబర్.28(ప్రజా జ్యోతి) :**
మాజీ మహిళా నక్సలైట్ నేత సర్పంచ్ ఎన్నికల బరిలోకి దిగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఒకప్పుడు సాయుధ పోరాటంలో అగ్రస్థానంలో కొనసాగిన నేరళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క ఇప్పుడు తన స్వగ్రామమైన కోనరావుపేట మండలం శివంగాలపల్లి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నేరళ్ల జ్యోతి తన యవ్వనంలో భూస్వామ్య వ్యవస్థపై ఉన్న వ్యతిరేకత, విప్లవ గేయాలకు ఆకర్షితురాలై విప్లవ మార్గాన్ని ఎంచుకున్నారు. తన స్వగ్రామాన్ని వీడి దాదాపు రెండు దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో అజ్ఞాతంలో కొనసాగారు. కేంద్ర కమిటీ సభ్యురాలుగా కీలక బాధ్యతలు నిర్వహించారు.2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జ్యోతక్క పోలీసులకు లొంగిపోయారు. అనంతరం ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తాజాగా సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆమె తన స్వగ్రామం శివంగాలపల్లి సర్పంచ్ పదవికి శుక్రవారం నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజా సేవ చేయడమే నా జీవిత లక్ష్యం. నా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను అని స్పష్టం చేశారు. ఒక మాజీ నక్సలైట్ నేత జనజీవన స్రవంతిలో కలిసి, ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**- ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- 19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశా**

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య**

**- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం**

**- కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





**కోరుట్ల,నవంబర్ 28 ప్రజాజ్యోతిః**
కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే నియోజకవర్గానికి ముఖ్యమంత్రితో మాట్లాడి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహిస్తుందని కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నియోజకవర్గంలో ఒకచోట ఏర్పాటు చేసి పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానన్నారు. మళ్లీ రాబోయేది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో అందుకు తగిన ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు అనంతరం గజంగి నందయ్య మాట్లాడుతూ 1981 నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని స్వర్గీయ రత్నాకర్ రావు కుటుంబముతో తనకు మంచి సన్నిహిత్యం ఉందని 19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ సర్పంచిగా పనిచేశానని సుమారు 40 సంవత్సరాల తన రాజకీయ జీవితం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేశానన్నారు కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఇలా సహకారంతోనే తనకు ఈ డిసిసి పదవి దక్కిందాన్ని తెలిపార. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఇట్టి నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు రాహుల్ గాంధీ జూడో యాత్రలో భాగంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారని అందులో భాగంగానే కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు ఉభయ సభల్లోనూ ఆమోదం పొంది గవర్నర్ కు పంపడం జరిగిందని ప్రతిపక్షాలన్నీ కూడా ఇది సాధ్యం కాదని తెలిసి కూడా మద్దతు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గంలో విజయవంతం చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన 33 డిసిసి అధ్యక్షుల్లో 60 శాతం బీసీలకు అనగా 16 మందికి డిసిసి అధ్యక్ష పదవులు కట్టబెట్టడం జరిగిందన్నారు.కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మంత్రి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇస్తే అట్టి గెలిచిన గ్రామ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు అందజేస్తామన్నారు.కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల్లో అవకాశం దక్కని వారికి నామినేటెడ్ పదవుల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

**బిజిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**కథలాపూర్, నవంబర్ 28(ప్రజాజ్యోతి):** స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులను సర్పంచుల ఏకగ్రీవం చేస్తే రూ. 10లక్షలు ప్రోత్సాహకంగా నిధులు ఇస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు డబ్బులిచ్చే అంశంలో బండి సంజయ్ మాట తప్పదని పేర్కొంటూ సర్పంచ్ ఎన్నికల్లో పొరపాటు చేస్తే.. ఐదేళ్ళ నరకయాతన అనుభవించాల్సి వస్తుందన్నారు. ఇప్పటివరకు మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1.30 కోటి ముప్పై లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా



ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, కథలాపూర్ మహేష్, గాందారి శ్రీనివాస్, నరెడ్లరవి, అల్గొట్ ప్రమోద్, ఆరే శివ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో బెల్ట్ షాపులపై పోలీసుల కఠిన చర్య

**ఎస్ ఐ సి హెచ్ గణేష్**



**ముస్తాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని బెల్ట్ షాప్ యజమానులను బైండ్ఓవర్ చేసి, మద్యం విక్రయం చేయకుండా కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా, ఒక బెల్ట్ షాప్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. స్థానికంగా అక్రమ మద్యం విక్రయాన్ని పూర్తిగా నిర్మూలించేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి

**నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**మేడిపల్లి మండలం, నవంబర్ 28,(ప్రజాజ్యోతి ప్రతినిధి)..** గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మేడిపల్లి మండలం గ్రామం కల్వకోట మరియు కొండాపూర్, గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగం గా నోటీస్ ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా వివరించారు. అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల



నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. సమన్వయం చేసుకుంటూ అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్, ఎంపీడీఓ,సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నామినేషన్ దాఖలు చేసిన చల్ల వైష్ణవి

**వేములవాడ,నవంబర్:28 ప్రజాజ్యోతి:**రాజన్న సిరిసిల్ల, వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో బీటెక్ పట్టభద్రురాలు చల్లా వైష్ణవి టీఆర్పీ మద్దతుతో సర్పంచ్ నామినేషన్‌ను భారీ ప్రజా తరంగాల మధ్య దాఖలు చేశారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల బాధితుల సమస్యలను ఎన్నేళ్లుగా ఎవరూ పట్టించుకోని నేపథ్యంలో టీఆర్పీ ఆధ్వర్యంలో వైష్ణవి రంగప్రవేశం గ్రామంలో కొత్త ఆశను నింపింది. ముంపు సమస్యలపై వెనక్కు తగ్గను అని ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదన్నారు . ముంపు గ్రామాలకు జరిగిన అన్యాయాలపై సమగ్ర ప్రణాళికతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తీన్మార్ మల్లన్న ఆశీస్సులు, టీఆర్పీ మద్దతుతో ప్రజల గళాన్ని అసెంబ్లీ నుండి కలెక్టరేట్ వరకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. నామినేషన్ సందర్భంగా మహిళలు, యువత, ముంపు బాధితులు భారీగా హాజరై వైష్ణవికి బలమైన మద్దతు తెలిపారు. గ్రామంలో వైష్ణవి గెలుపు రాజకీయ పోరు కాదు సంవత్సరాల అన్యాయానికి ముగింపు అని ప్రజలు భావిస్తున్నారు. ఈసారి ఆమె భారీ మెజారిటీతో గెలిచి చీర్లవంచ అభివృద్ధికి నాయకత్వం వహిస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా పెరుగుతోందన్నారు.



# మెడిపెల్లి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన మెట్ పల్లి డిఎస్పీ ఎ రాములు


**మేడిపెల్లి నంబర్ 28 ప్రజా జ్యోతి :** మండలంలోని సర్పంచ్ నామినేషన్ కేంద్రంగా ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మెట్ పల్లి డివిస్పీ %ూ%. రాములు కోరుట్ల %జ× దీ%. సురేష్ బాబు తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి ఆయన తగు సూచనలు చేయడం జరిగింది. సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా ప్రజలందరూ శాంతి భద్రతలను కాపాడుతూ, పోలీసు వారికి సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని మేడిపల్లి,భీమారం మండలాల్లోని ప్రజలని కోరారు. ఆయన వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు తో పాటు మేడిపల్లి ఎస్ఐ



%వీ%. శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, నవంబర్ 28:(ప్రజాజ్యోతి:)**వేములవాడ నియోజకవర్గం



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12998/CMRF-LOC/2025, Dated:28-11-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:28-11-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Adla Mallesham, S/O Mallaiah, H.NO.2-84, Thimmapuram, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**1,50,000** (**Rupees One Lakh Fifty Thousand Only**) to undergo Umbilical hernia repair.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Adla Mallesham,
S/O Mallaiah,
H.NO.2-84, Thimmapuram, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేశం అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలెనిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 1,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ యూ -17 రగ్బీ పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థిని ఎంపిక

**జగిత్యాల టౌన్,నవంబర్ 28,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 9 వ తరగతి విద్యార్థిని మైత్రి నవంబర్ 6 వ తేదీన కరీంనగర్ లో జరిగిన జోనల్ స్థాయి రగ్బీ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈ నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో జరిగే 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 17 రగ్బీ పోటీలకు ఎంపిక



కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిని అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండలంలో ఊపందుకున్న నామినేషన్ల పర్వం

**కథలాపూర్, నవంబర్ 28(ప్రజాజ్యోతి):**
కథలాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన ఆరు క్లస్టర్లలో రెండవ రోజు ముగిసేవరకు 52 మంది సర్పంచ్ అభ్యర్థులు, 112 మంది వార్డు పదవులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. తాండ్రియాల క్లస్టర్‌లో 9 మంది సర్పంచ్, 23 వార్డు సభ్యులు. అంబారిపేట క్లస్టర్‌లో 10 సర్పంచ్, 20 వార్డు సభ్యులు. కథలాపూర్ క్లస్టర్‌లో 14 సర్పంచ్, 28 వార్డు సభ్యులు. భూషణ్రావుపేట క్లస్టర్‌లో ఆరుగురు సర్పంచ్ అభ్యర్థులు, ఎనిమిది మంది వార్డు సభ్యులు. దుంపేట క్లస్టర్‌లో పది మంది సర్పంచ్, 14 మంది వార్డు సభ్యులు. బొమ్మెన క్లస్టర్‌లో ముగ్గురు సర్పంచ్, 19 మంది వార్డు నామినేషన్‌లు వేశారు. తాండ్రియాల సర్పంచ్ పదవికి గడిలా లక్ష్మీ గంగాప్రసాద్, జంగా శివాని రంజిత్ ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేయగా గడ్డం అనూష ప్రతాప్ రెడ్డి, కసారపు జలంధర్‌లు నామినేషన్ దాఖలు చేశారు. కలికోటలో అంబటి రాధా కృష్ణ, తకళ్ళపెల్లిలో నామినేషన్లు మద్దతు దారులతో వచ్చి దాఖలు చేశారు. కాగా సర్పంచుల నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారి వేడెక్కింది. ఆయా గ్రామాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రచారాన్ని ప్రారంభించారు. తమను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతామని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు హామీ ఇస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ పంచాయతీ ఎన్నికల్లో యువత పోటీ చేయడానికి ఎక్కువ శాతం ఆసక్తి చూపిస్తున్నారు. మండలంలో మొత్తం 19 గ్రామపంచాయతీలు ఉండగా స్థానికంగా పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ వేగవంతం కావడంతో పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# పల్లె పోరు.. కసరత్తు జోరు.

### కొడిమ్యాల మండలంలో వేడెక్కిన 'పల్లె' రాజకీయం

**పోటాపోటీగా ఆర్థిక సహాయాలు**

**రాజకీయాల వైపు.. యువత చూపు**

**సామాజిక మాధ్యమాలు-యువతకు ఆయుధం**

**24 గ్రామ పంచాయతీలు,216 వార్డులు**



**కొడిమ్యాల,నవంబర్ 28,(ప్రజాజ్యోతి):**
కొడిమ్యాల మండలంలో పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంటుంది.ఆశావహులు పంచాయతీ బరిలో దిగేందుకు సన్నద్ధం అవుతున్నారు.ఎన్నికల్లో గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.రిజర్వేషన్ అనుకూలించిన చోట మాజీ సర్పంచులతో,రాజకీయ పార్టీల్లో ఉన్న వ్యక్తులు పంచాయతీ ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధం అవుతున్నారు.అదే సమయంలో యువకులు పంచాయతీ ఎన్నికల పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

**పోటాపోటీగా ఆర్థిక సహాయాలు**
గ్రామాల్లో ఎవరైనా చనిపోతే వారి ఇంటికి ఆర్థిక సహాయం అందించడం,బియ్యం బ్యాగులు అందించడం లాంటి కార్యక్రమాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. తమ వర్గం వాళు ళ్ళ ఎవరు?పక్క వర్గం వాళ్ళు ఎవరు అనే అంశాలను చర్చించుకుంటున్నారు. కులాల వారిగా ఓట్లను తమ వైపునకు ఎలా మల్చుకోవాలనే విషయాలలో మల్ల గుల్లలు పడుతున్నారు.

**రాజకీయాల వైపు యువత చూపు**
రాజకీయలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నారు.అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హెూదాను అనుభవించేందుకు అదే సమయంలో ఇటు ప్రజాసేవ చేయొచ్చున్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. విద్యావంతులైన యువకులు పోటీకి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందడం ద్వారా గ్రామాల్లో మార్పు తీసుకురావచ్చని యువకులు ఆలోచిస్తున్నారు.

**సామాజిక మాధ్యమాలు-యువతకు ఆయుధం**
ఓటర్లలో విశ్వాసాన్ని సంపాందించడానికి సోషల్ మీడియా ప్రచారం,డిజిటల్ పోస్టర్లు,వీడియో సందేశాలు వంటి పద్ధతులు యువ నాయకులు వినియోగిస్తున్నారు. గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా కలవడం, సర్వేలు నిర్వహించడం, సమస్యలు నోట్ చేసుకోవడం వంటి విధానాలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు.

**24 గ్రామ పంచాయతీలు,216 వార్డులు**
కొడిమ్యాల మండలంలో మొత్తం 24 పంచాయితీలు,216 వార్డులు ఉన్నాయి.216 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఓటర్లు 38,422మంది ఉండగా అందులో పురుషులు 18,568, స్త్రీలు 19,854 మంది ఓటర్లు ఉన్నారు . మండలంలో రెండో విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. ఏ గ్రామానికి వెళ్లినా చర్చ ఒక్కటేఎవరి బలం ఎంత? ఎవరు గెలుస్తారు? పల్లె పోరు ఆసక్తికర మలుపు తిరిగిన నేపథ్యంలో త్వరలోనే ప్రచారం మరింత వేగం అందేలా కనిపిస్తోంది. పల్లెల్లో ఎన్నికల సందడి మొదలై%ా% కసరత్తు జోరు పెరుగుతోంది.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జడ్పిహెచ్ఎస్ లింగాపురం విద్యార్థుల ప్రతిభ

**చెన్నారావుపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**
ఈనాటి జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విభాగంలో ప్రభుత్వ పాఠశాల తరఫున జడ్పీహెచ్ఎస్ లింగాపురం విద్యార్థులు మొదటి బహుమతి మొదటి బహుమతి గా పదో తరగతి విద్యార్థిని అక్షిత, 9వ తరగతి నుంచి రిషి 8వ తరగతి నుంచి వర్షిని మొదటి బహుమతిసాధించి రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడినారు. దీనికి గైడ్ టీచర్ గా జి ఇంద్ర కరుణాకర్ రెడ్డి సార్, మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ గా అనిల్ కుమార్ చౌదరి కన్యధార వ్యవహరించారు. వీరికి మన జిల్లా విద్యాశాఖ అధికారీ రంగయ్య నాయుడు చేతుల మీదగా సర్టిఫికెట్స్ మరియు బహుమతి నీ అందజేశారు .ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సుధాకర్ సార్ గౌరవాధ్యక్షులు భాస్కర్ సార్ స్థానిక నర్సంపేట మండల ఎంఈఓ సారయ్య ఇతర మండల కన్వీనర్లు, మరియు 30 పాఠశాల నుంచి వివిధ మండలాల విద్యార్థులు పాల్గొని వారి నుంచి ముగ్గురిని సెలెక్ట్ చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు ఈ సందర్భంగా జెడ్పీఎస్సీ లింగాపురం ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్బుస్ సలీం ని ,మరియు గైడ్ టీచర్స్ మరియు ఇతర సిబ్బందిని డిఇఓ అభినందించారు వీరికి వరంగల్ శాఖ మండల శాఖ తో కలిసి అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య

**జగిత్యాల టౌన్, నవంబర్ 28,ప్రజాజ్యోతిః**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను వారి నివాసం లో కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేసి,శాలువా తో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకం అయిన గాజెంగి నందయ్య.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.



## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి

**వరంగల్ సిటీ, నవంబర్ 28(ప్రజాజ్యోతి):**
మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి నీ పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ములుగు రోడ్ లో గల పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ జ్యోతి బాపులే సమాజ సేవకు మెచ్చిన ప్రజలు అయనకు మహాత్మా అనే బిరుదు ఇచ్చారని అన్నారు. సమాజంలో సగభాగమైన స్త్రీలకు విద్యను అందించిన మహనీయుడు, మానవ హక్కుల ప్రదాత, బ్రాహ్మణిజంలో ఉన్న తంతును తెలియజేయుటకు తృతీయ రత్న అనే నాటకాన్ని రచించి ప్రజలను చైతన్యపరిచారాని అన్నాడు. ఈ కార్యక్రమంలో బొమ్మల అంబేద్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి జన్మదిన వేడుకలు

### - ఏవీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆనందోత్సాహాల నిర్వహణ

**వరంగల్ సిటీ, నవంబర్ 28(ప్రజాజ్యోతి):**
ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగింది. డాక్టర్ నాగబండి నరసింహారావు సభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆచార్య చందా కాంతయ్య 80 ఏళ్ల క్రితం పేద విద్యార్థుల కోసం ఈ సంస్థను స్థాపించిన మహనీయుడని అన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయకుమార్ మాట్లాడుతూ మా నాన్నగారు నడిచిన దారిలో నడుస్తూ సంస్థ యొక్క మనుగడకు, విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు అనుక్షణం సహాయం చేస్తూనే ఉంటామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు వందేమాతరం రవీందర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన విద్యార్థులకు చేయూతనిచ్చి నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తు తరాల వారికి నిర్ణయాత్మకమైన లక్ష్యాన్ని చేరుటకు ప్రయత్నం చేస్తున్నామో, ఈ ఏవీవీ విద్యాసంస్థలు కూడా అట్లాగే నిండైన ప్రయత్నం చేస్తున్నామన్నారు. నగరంలోని పిల్లలందరూ ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు ఏవీవీ మారుపేరు అన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజేందర్ రెడ్డి నేటి విద్యార్థులకు కావలసిన తీరులో అనేక విషయాలను క్షుణ్ణంగా వివరిస్తూ అందజేస్తూ నేటి మన విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏవీవీ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి వాసుదేవులు మాట్లాడుతూ ఏ పేద విద్యార్థి మన కళాశాలలో చేరిన మనము ఎంతో శ్రమించి వారికి ఉత్తమమైన విద్యలు అందించుటకు మాఆధ్యాపక బృందం నిరంతనం శ్రమిస్తున్నదన్నారు. వ్యవస్థాపక జన్మదినోత్సవము సందర్భమున విద్యార్థులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, పుర ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల బృందం పాల్గొని విజయవంతం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల చేత స్వర్ణ పథకములు అందజేయబడినవి. రాబోయే రోజులలో విద్యార్థులందరూ జాతి నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరుకున్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమములు సభికులను అలరించినవి.